## క్లుప్తంగా

### ఐలమ్మ విగ్రహానికి విరాళం అందజేత



విరాళాన్ని రజకసంఘం నాయకులకు అందిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్: తెలంగాణ ఉద్యమకారిణి, వీరవనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఏనలేనిదని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో రజక సంఘం నాయకులకు చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు సతీశ్‌చారి, నాయకులు కిష్టారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రఘుపతి, రజక సంఘం నాయకులు సిద్ధిరాంలు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో శారీరక మానసికోల్లాసం



పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కొల్చారం(నర్సాపూర్): క్రీడలతో శారీరక మానసికోల్లాసం చేకూరుతుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి గంగాల రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సర్పంచ్ సుజాత, బీజేపీ నాయకుడు రఘువీరారెడ్డితో కలిసి క్రీడాజ్యోతి వెలిగించి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కబడ్డీ పోటీల్లో మొదటి రోజు బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 విభాగాల్లో జిల్లా నుంచి 21 మండలాల నుంచి 42 జట్లు పోటీపడ్డాయి. ఈ క్రీడలకు రఘువీరారెడ్డితో పాటు కౌడిపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రంగంపేట ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం, పీడీ శ్రీధర్‌రెడ్డి, తెలంగాణ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు వినోద్ కుమార్, సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, టీపీయూఎస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ శంకరయ్య, నాగరాజు, జిల్లాలోని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థుల ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న వైపర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్, కాలేజీల ప్రిన్సిపాల్స్

నర్సాపూర్: ప్రపంచ ఫార్మసిస్ట్ డేను పురస్కరించుకొని సోమవారం నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కాలేజీ(వైపర్)లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. నర్సాపూర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి ఏర్పాటు చేసిన ర్యాలీని కాలేజీ ప్రిన్సిపాల్ రమేశ్, పుల్లారెడ్డి ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ రాంమోహన్‌గుప్తా, గ్లాండ్ ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ శివసుబ్రమణ్యం ప్రారంభించారు. కాగా కాలేజీలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని ట్రస్టు పీఆర్‌ఓ శశిధర్ తెలిపారు. ర్యాలీ, రక్తదాన శిబిరంలో ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు లెక్చరర్లు పాల్గొన్నారు.

### దళితబంధు లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండలంలో దళిత బంధు లబ్ధిదారుల ఎంపికపై సోమవారం రాంపూర్, కొల్చారం, రంగంపేట, కిష్టాపూర్, అప్పాజీపల్లి గ్రామాల్లో గ్రామసభలు సర్పంచ్‌ల అధ్యక్షతన జరిగాయి. మండలంలో 1614 దళిత కుటుంబాలు ఉండగా 126 యూనిట్లు మంజూరయ్యాయని, లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కొల్చారంలో జరిగిన గ్రామసభలో ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీఓ లక్ష్మీనర్సింలు, ఏపీఓ మహిపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలో గ్రామాల అభివృద్ధి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

హవేళీఘణాపూర్(మెదక్): సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందాయని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాజ్‌పల్లి గ్రామంలో రూ.5లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, రూ.20లక్షల ఎఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, సబ్ సెంటర్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు. త్వరలోనే సీసీ రోడ్లు నిర్మాణం, గ్రామంలో ధర్మశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్‌పర్సన్ లావణ్యారెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రేమలత, ఎంపీపీ యమున, వైస్ ఎంపీపీ ఆంజనేయులు, వెంకటాపూర్ ఎంపీటీసీ ప్రభాకర్, ఆత్మకమిటీ చైర్మన్ అంజాగౌడ్, పీఎసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరికలు**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. సోమవారం మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కొంపల్లిలోని మెదక్ నివాస గృహానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంపీటీసీ బాష్పల్లి యాదగిరి, బీఆర్‌ఎస్‌వీ మండల అధ్యక్షుడు ఇమ్మడి నరేశ్, ఉప సర్పంచ్ అరికెట శ్రీకాంత్, బీఆర్‌ఎస్ నాయకులు మెట్టు గణేశ్, శేషాద్రి, గందే శంకరయ్య ఉన్నారు.

# మహిళలకు రిజర్వేషన్ల ఘనత బీఆర్‌ఎస్‌దే

• నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలో మహిళా సమాఖ్య 15వ వార్షిక సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం నాబార్డు ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్‌పై ఇస్తున్న శిక్షణను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో 751 సంఘాలకు రూ.42 కోట్ల 60 లక్షల రుణాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.14 కోట్లు ఇచ్చారన్నారు. దీంతో పాటు కోళాపల్లి, మక్తలక్ష్మాపూర్, జమ్లానాయక్‌తాండా, మూసాపేట, దానంపల్లి, శివాయిపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీలు దత్తు, వీణసుభాశ్‌గౌడ్, ఏపీఎం గోపాల్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫౌజియా, కార్యదర్శి స్వప్న, కోశాధికారి సాయమ్మ, సీసీలు నిరంజన్, యోహాన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళి, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, ఎంపీటీసీలు వీణసుభాశ్‌గౌడ్, దత్తు, ఎస్‌ఐ బాలరాజు తదితరులున్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న సునీతారెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని ఫైజాబాద్‌లో ఏర్పాటు చేసిన మండపంలో ఉన్న గణేషుడికి సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. యూత్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె గ్రామానికి చెందిన నారాయణకు రూ.75 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఎంపీటీసీ మల్లమ్మ సంగగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు యాదగిరి, ఇస్తారీ, నాయకులు నర్సింహరెడ్డి, విఠల్, భీమయ్య, కిషన్‌రెడ్డి, శంకర్, గ్రామ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

**ఐలమ్మ విగ్రహావిష్కరణకు రావాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో ఈనెల 26న చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణకు రావాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి గ్రామ రజక సంఘం సభ్యులు సోమవారం ఆహ్వానించారు. ఆరోజు ఉదయం 11 గంటలకు విగ్రహావిష్కరణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నాయకులు మనోహర్‌రెడ్డి, రామానుజం, ప్రతాప్‌గౌడ్, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దీన్‌దయాళ్ సేవలు మరువలేనివి



రామాయంపేట(మెదక్): దీన్ దయాళ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కార్యకర్తలు

పెద్దశంకరంపేట(మెదక్): పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షుడు విఠల్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్,నాయకులు శ్రావణ్, కృష్ణ, కిషన్,నరేష్ నాయక్, రాజు పటేల్,సంగమేశ్వర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సీనియర్ నాయకుడు రాజేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# రైతులు వెంటనే రెన్యువల్ చేసుకోండి



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి యాదగిరి

రామాయంపేట(మెదక్): రుణమాఫీ పొందిన రైతులు తమ గ్రామాల పరిధిలో ఉన్న బ్యాంకుల్లో పంట రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని నార్సింగి మండల వ్యవసాయ అధికారి యాదగిరి సూచించారు. సోమవారం మండలంలోని నార్సింగి మండలం శేరిపల్లి, నర్సంపల్లి పెద్ద తండాలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు బ్యాంకులకు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, లోన్ పాస్‌బుక్, తీసుకెళ్లాలన్నారు. సబ్సిడీపై ఆయిల్ పాం మొక్కలు, డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు విజృంభన, దివ్య, సర్పంచ్‌లు చక్రియ, మల్లేశం, రైతుబంధు సమితి సభ్యుడు రమేశ్, రైతులు పాల్గొన్నారు.

# ఆశ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

శివ్వంపేట(నర్సాపూర్): ఆశ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేటలో ఆశ సిబ్బంది నిర్వహించిన నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ఆశవర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ అన్నారు. కౌడిపల్లి పీహెచ్‌సీ ఎదుట ఉమ్మడి కౌడిపల్లి(చిలప్‌చెడ్) మండల ఆశవర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం మండలాధ్యక్షురాలు చెన్నమ్మ, వసంత, మంజుల, లక్ష్మి, శ్యామల, రజియ, సుగుణ, నీరజ, సౌందర్య పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): ఆశ వర్కర్లు మండల కార్యాలయం వద్ద నిరసన చేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కార్యాలయం ఎదుట ఆశ వర్కర్లు చేసిన దీక్షలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు దేవమ్మ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలో ఆశ వర్కర్లు చేసిన సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు.



శివ్వంపేటలో ఆశ సిబ్బందికి సంఘీభావం తెలుపుతున్న మహేందర్‌రెడ్డి



కౌడిపల్లిలో ఆశర్కర్లతో సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నర్సమ్మ

### తాళం వేసిన ఇంట్లో చోరీ

వెల్దుర్తి(తూప్రాన్): తాళం వేసిన ఇంట్లో బంగారం అపహరించిన ఘటన మండలంలోని హస్తాల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బత్తుల చిన్నలక్ష్మి తన కూతురు, కుమారుడుతో కలిసి ఆదివారం ఉదయం ఇంటికి తాళంవేసి చేగుంట మండలంలోని కర్ణంపల్లిలో బంధువుల దావత్‌కు వెళ్లింది. మధ్యాహ్నం ఇంటి తాళం పగలగొట్టి ఉందని ఓ యువకుడు ఇచ్చిన సమాచారంతో వచ్చి చూసేసరికి బీరువా తెరచి ఉంది. బీరువాలో కూతురు పెళ్లి కోసం ఉంచిన నాలుగు తులాల బంగారంతో పాటు పావుతులం బంగారు కమ్మలు, మాటీలు, నగదు అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ విషయమై బాధితులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపారు.

### దళితులు అభివృద్ధి చెందాలి

నర్సాపూర్ రూరల్: దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీపీ జ్యోతి సురేశ్‌నాయక్, ఎంపీడీఓ మార్టిన్ లూథర్ సూచించారు. మండలంలోని అద్మాపూర్, అహ్మద్ నగర్ గ్రామాల్లో గ్రామసభల ద్వారా దళితబంధు పథకం కోసం లబ్ధిదారులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో అద్మాపూర్ సర్పంచ్ జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సకాలంలో రుణాలు చెల్లించండి

చేగుంట(తూప్రాన్): మహిళా సంఘాలు సకాలంలో రుణాలు చెల్లించాలని ఐకేపీ డీపీఎం ప్రకాశ్ అన్నారు. చేగుంట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయంలో వార్షిక సమావేశాన్ని ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించగా, డీపీఎం మాటాడారు కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సునీత కార్యవర్గ సభ్యులు ప్రమీళ ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, సీసీలు స్వేత, స్వామి, రామస్వామి, అంజ్య, మమత, ఆయా గ్రామాల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

### చెత్తపై అవగాహన

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట గ్రామంలో సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వేరుగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ, వార్డు సభ్యులు రమ్య, లావణ్య, శోభన్, మహిళలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపాలిటీ: వినాయక మండపంలో మహిళలతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



తూప్రాన్‌లో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

### వినాయకుడికి పూజలు

జిల్లా వ్యాప్తంగా వినాయకుడికి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఆయా గ్రామాల్లోని గణపతి విగ్రహాల వద్ద పూజలతో పాటు పారాయణం నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదానం చేశారు.



తూప్రాన్‌లో ఆర్యవైశ్య సంఘంలో మణిద్వీప వర్ణన పారాయణం చేస్తున్న మహిళలు



కౌడిపల్లి(నర్సాపూర్): వినాయక శోభాయాత్ర లో చిన్నారులు



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో పూజలు చేస్తున్న భక్తులు



నర్సాపూర్ రూరల్: రెడ్డిపల్లిలో అన్నదానం చేస్తున్న సునీతారెడ్డి

## సంక్షిప్త వార్తలు

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని ఎస్టీ బాలికల మినీ గురుకుల పాఠశాలలో ఖాళీల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం, వార్డెన్ జమునారాణి సోమవారం తెలిపారు. ఈనెల 26 నుంచి 30 వరకు మినీ గురుకులంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

◆ **టై, బెల్టుల అందజేత**

రేగోడ్(మెదక్): మండలంలోని ఆర్. ఇటిక్యాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రభుత్వ ఉద్యోగి రాజలింగం విద్యార్థులకు టై, బెల్టులను అందజేశాడు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివకుమార్, ఉపాధ్యాయుడు వీరప్ప పాల్గొన్నారు.

◆ **చెరువుల పరిశీలన**



రామాయంపేట(మెదక్): వినాయక నిమజ్జనం సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సీఐ లక్ష్మీబాబు, తదితరులు పట్టణంలోని పలు రహదారులను, కిందికి వేలాడుతున్న కరెంట్ వైర్లను, చెరువులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, ఎస్‌ఐ రంజిత్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

◆ **రామాయంపేటలో అగ్నిప్రమాదం**

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని చాముండేశ్వరి ఆటోమొబైల్స్ దుకాణంలో సోమవారం కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దుకాణంలో ఉన్న ఆయిల్, సామగ్రి మంటలకు ఆహుతైంది.

◆ **ఉచిత నేత్ర వైద్య శిబిరం**

వెల్దుర్తి(తూప్రాన్): మానెపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆక్సివిజన్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యులు సానియా, సురేశ్‌లు సుమారు 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు, మందులు ఉచితంగా అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సురేందర్‌రెడ్డి ఉన్నారు.

◆ **నిర్మాణ పనులు ప్రారంభం**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఎంపీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. సర్పంచ్ రాములు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, నాగభూషణం, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

◆ **రికార్డుల్లో స్వల్ప మార్పులు చేయాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామ పంచాయతీ రికార్డుల్లో స్వల్ప మార్పులు చేయాలని డీఎల్‌పీఓ యాదయ్య అన్నారు. సోమవారం ఆయన మండలంలోని ఫైజాబాద్ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని డంపింగ్‌యార్డు, నర్సరీ, పల్లెప్రకృతి వనం, వైకుంఠధామం, సీసీ రోడ్లు, మురికి కాల్వలు పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

◆ **వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే**

చిన్నశంకరంపేట(మెదక్): తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలో వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు మున్యానాయక్ ఉన్నారు.

◆ **మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి**

రేగోడ్(మెదక్): మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని డీపీఎం మోహన్ అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో సోమవారం మహిళా సమైక్య కార్యాలయంలో 15వ వార్షిక మహాసభ, సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు తులసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మోహన్ విచ్చేసి మాట్లాడారు. ఏపీ జీవీబీ బ్యాంకు మేనేజర్ మున్నా, 19 గ్రామ సంఘాల ఓబీలు, సీసీలు వీవోఏలు కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

◆ **వాహనం ఢీకొని మహిళ మృతి**

చేగుంట(తూప్రాన్): గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని పొలంపల్లి శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్‌ఐ హరీష్ తెలిపిన వివరాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం పవనవరి కండ్రిక గ్రామానికి చెందిన సాహితి(23) చేగుంటలో టైలరింగ్ పనులు చేస్తుంది. టైలరింగ్ మిషన్‌ను బాగు చేయించుకునేందుకు సోమవారం తన బావ బైక్‌పై మెదక్‌కు వెళ్లారు. చేగుంటకు తిరిగి వస్తుండగా పొలంపల్లి శివారులో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాహితి తల పగిలి అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

◆ **సర్పంచ్ భార్య ఆత్మహత్య**

శివ్వంపేట(నర్సాపూర్): భూ వివాదంలో జరిగిన గొడవలో మనస్తాపం చెంది సర్పంచ్ భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోతిరెడ్డిపల్లి తండాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .. రూప్లా పంచాయతీ సర్పంచ్ రాంసింగ్ భార్య నాగమణి(35) ఇంటి పక్కన తలెత్తిన భూ వివాదంలో ఆదివారం గొడవ చోటు చేసుకుంది. దీంతో మనస్థాపం చెంది సోమవారం ఉదయం ఇంట్లో ఉరి వేసుకోగా గుర్తించిన కుటుంబ సభ్యులు కొన ఊపిరితో ఉన్న నాగమణిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా సాయంత్రం మృతి చెందింది. మృతిపై విచారిస్తున్నట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు.

◆ **ముదిరాజులను బీసీ- ఏలో కలపాలి**

రేగోడ్(మెదక్): ముదిరాజులను బీసీ- ఏలో కలపాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకిష్టయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రం రేగోడ్‌లో సోమవారం ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంలో రెండు ఎకరాల భూమితో పాటు రూ.50 లక్షలు నిధులను వెంటనే విడుదల చేయాలని, రాజకీయ అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఉమ్మడి జిల్లా నాయకులు రామకృష్ణ, లక్ష్మణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **అంగన్‌వాడీ సిబ్బంది రాస్తారోకో**



నర్సాపూర్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ ఉద్యోగాలు పర్మనెంటు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని ఇంకా పలు డిమాండ్లతో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 15వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఇతర ప్రతినిధులు రజియా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): సమస్యల సాధన కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపడుతున్న సమ్మె అల్లాదుర్గంలో కొనసాగుతోంది.

◆ **హనుమాన్ ఆలయం వద్ద అన్నదానం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని హనుమాన్ దేవాలయం వద్ద సోమవారం అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఎస్‌ఐ హరీశ్‌ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

◆ **నేడు ఎమ్మెల్యే పర్యటన**

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మంగళవారం మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు తెలిపారు.